# నమో వెంకటేశా!

డి. రామచంద్రరాజు

"సంతోషం! చాలా సంతోషం! వేంకటేశ్వర స్వామి నాకు ముక్తిని ప్రసాదించినంత సంతోషంగా వుంది. ఇన్నాళ్ల నా సేవ ఫలించి నాకు ఈ టెన్షన్ నుండి 'రిలీఫ్' లభించింది. ఈ తిరుపతిలో ఉద్యోగం చేసే దాని కన్నా క్వారీలో రాళ్లు కొట్టుకోవ డం మిన్న" అన్నాడు భాస్కరయ్య.

ఆయన మాటలకు వింటున్న వాళ్లంతా పక్కున నవ్వారు.

భాస్కరయ్య కాళహస్తికి బదిలీ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం.

భాస్కరయ్య మాట్లాడుతూ వుంటే, కోరుకుని ఆయన స్థానం లోకి వచ్చిన నాకు ఉత్సాహం నీరుగారిపోయింది. "ఇక్కడికి వచ్చి తప్పు చేశానా?" అనుమానం.

"దూరంగా వుండేవాళ్లకు ఇక్కడ వుద్యోగం ఎంత ఇబ్బందికరమో అర్థం గాదు. ఈ వారం ఎవరూ 'వి.ఐ.పి. రాలేదు' అనే మాట వుండదు. కొన్నిసార్లు రోజుకు యిద్దరు ముగ్గురు కూడా వి.ఐ.పి.లు రావొచ్చు. వాళ్లకు వసతి, దర్శనం ఏర్పాట్లు చెయడమే మాటల్లో సత్యమెంతో తెలుస్తుంది. వచ్చినవాళ్లంతా మనమేమో కావాలని నిర్లక్ష్యంగా వాళ్లకు వసతి, దర్శనం ఏర్పాటు చెయ్యడం లేదనుకుంటారు. రద్దీ వల్ల రూములు దొరక్క అగచాట్లు పడాల్సి వస్తే 'ముందుగా ఎందుకు చెప్పలేదు?' అంటారు. ముందు చెప్పితే 'ఎట్లానో సర్దుకుంటాం లె'మ్మంటారు. తీరా వచ్చిన తరువాత ఇబ్బందులెదురైతే తగవేసుకొని అలిగి నానామాటలని వెళ్లిపోతారు. ఇవన్నీ శివరాంకు తొందరలోనే అనుభవంలోకి వస్తాయి."

భాస్కరయ్య మాటలు సాగిపోతూనే వున్నాయి. నా ఆలోచనలు అక్కడే ఆగిపోయి వున్నాయి.

సభలో కొంతమంది మాటల వల్ల ఆయన ఎన్ని యిబ్బందులు పడిందీ, అగచాట్లను ఎట్లా ఎదుర్కొన్నదీ, ఈ ప్రోటోకాల్ వల్ల ఎంత అప్పు చేసిందీ, దాన్ని తీర్చలేక ఏమేమి తాకట్టు పెట్టింది ఏ కరువు పెట్టినారు యింతకు ముందే.

అసలీ ప్రోటోకాల్ వల్ల ఆయన ఎందుకు అప్పుల పాలైనాడో, అర్థమే కాలేదు. కానీ ఆరు నెలల తర్వాత అర్థమైంది.




ఇక్కడ నా ఉద్యోగం. నా అసలు ఉద్యోగం చేసింది చాలా తక్కువ."

భాస్కరయ్య నిజమే చెబుతున్నాడనిపించింది. నన్ను భయపెట్టాల్సిన అవసరం ఆయనకు లేదు.

"వి.ఐ.పి.లు అంతా శెలవు దినాల్లోనే వస్తారు. మనకు శెలవులుండవు. శెలవు దినాల్లో పని చెప్పితే అటెండర్లు ముఖం మాడ్చుకుంటారు. అటెండర్లను పంపకపోతే వచ్చేవాళ్లు మనలను చాతకానివాడు అనుకుంటారు. వీళ్ల కష్టమిట్టా వాళ్ల నిష్ఠురాలట్టా. మధ్యలో మనం ఇద్దరికీ చెడ్డ.

"కొత్తగా నా స్థానంలోకి వచ్చిన శివరాంకు తొందరలోనే నా

000

'సురేంద్ర ఫ్యామిలీతో తిరుపతికి వస్తున్నాడు రేపు,' అన్నాను మా ఆవిడతో. సురేంద్ర నాకు ఫ్యామిలీ ఫ్రెండు.

"ఆ... ఓ యమ్మ! మొన్ననే గదా గురివిరెడ్డి ఫ్యామిలీతో వెళ్లిపోయింది. ఆయన రాకముందు చంద్ర ఫ్యామిలీ, అంతకు ముందు ప్రసాద్ ఫ్యామిలీ, ఆ ముందు కృష్ణమూర్తి, వెంకటరెడ్డి ఓయమ్మ. నా వల్ల కాదు బాబూ, చేసిపెట్టలేను!" అంది సుజాత నిరుత్సాహంగా.

నవ్వడం మినహా నేనేమీ చెయ్యలేని పరిస్థితి.

"ఓ యమ్మో! తిరుపతికి రాక ముందు, తిరుపతి, తిరుపతి అని

ఎగిరాము. ఆరునెలలు కాక ముందే ఎక్కడికైనా బదిలీ చేయించుకుంటే బాగుండునన్పిస్తూ వుంది. బంధువులు, తెలిసినవాళ్లు ఎవరినీ కాదనలేని పరిస్థితి. ఆర్నెల్లకే యిలా వుంటే, ఇక ఇక్కడే జీవితమంతా వుండే వాళ్ల పరిస్థితి ఏమిటి చెప్పు?"

"అందరికీ ఇన్ని ఇబ్బందులుండకపోవచ్చు. చాలామంది ఇండ్లకు బంధువులందరూ రాకపోవచ్చు. మనమయితే వసతి, దర్శనం ఏర్పాట్లు చేయిస్తామనే నమ్మకంతో వస్తూ వుండొచ్చు. మొఖమాటం లేకుండా వీలు కాదని చెప్పేస్తే, గొడవుండదు. చెప్పలేము గదా!"

"వద్దులే గానీ, ఎక్కడికైనా బదిలీ చేయించుకో" అంది సుజాత భయపడి పోతూ.

"తిరుపతిలో ఇటువంటి ఆటుపోట్లు వుంటాయని కడపలోనే చెప్పాను గదా. సంవత్సరానికో, ఆర్నెల్లకో తిరుపతికి వచ్చి దర్శనం చేసుకొనిపోతే ఆదో ఆనందం. ఎప్పుడూ ఇక్కడే వుంటే తప్పవు ఈ చిన్న చిన్న అగచాట్లు" అంది సుజాత, ఓ నిర్ణయాని కొచ్చినదానిలా.

"ఒకే! మూడేండ్లాగు" అన్నాను తాపీగా.

తనకు వొళ్లు మండిందేమో. "ఆ! నీకు నవ్వులాటగా వుందా? నేనిక్కడ చాకిరీచేసి అంగలార్చుతూ వుంటే నీకానందమా? వెంటనే బదిలీ చేయించుకోండి!" తన నిర్ణయానికి ఇక తిరుగులేనట్లుగా పలికింది.

"మరి బదిలీ అంటే మాటలా? నేనెక్కడికి బదిలీ చేసేదానికి, ప్రభుత్వం ఏమైనా మా జమీందారీనా?"

"అయితే బదిలీ కాదంటావా? ఇవన్నీ తప్పవంటావా?" అంది దీనంగా, అసహాయంగా కుర్చీలో కూలబడుతూ.

"తప్పదు. అయినా నీ సమస్యకో పరిష్కారముంది. అసలు పరిష్కారం లేని సమస్య అంటూ ఈ ప్రపంచంలో లేనే లేదు" అన్నాను ఉయ్యాలలో ఊగుతూ, సుజాత ముఖంలో కోపాన్నీ, దిగులునూ పరికిస్తూ.

"పరిష్కారమా? నిజమా?" 'ఏమైవుంటుందబ్బా' అనుకుంటూ చెప్పమన్నట్లు నాకేసి చూసింది.

"నీకు ఆ వేంకటేశ్వరస్వామి మీద అపారమైన భక్తి గదా!" అడిగాను.

"అవును అనుమానమెందుకు?"

"ఆయన భక్తులకు సేవ చేస్తే ఆ స్వామికి సేవ చేసినట్లే గదా! పరిష్కారం యిట్టే అయిపోయింది గదా!" అన్నాను.

ఆ మాటలు ఆమెకు టక్కున అర్థం కాలేదు. అర్థమైన తరువాత సుజాత బుగ్గన వేలేసుకొని గీతాసారం అర్థమైపోయిన అర్జునుడిలా మొహం పెట్టింది. "ఆ! ఎంత సులభంగా అన్నావ్? ఆ చేసేదేదో నువ్వే చెయ్. నాకు ఓపిక లేదు బాబూ. అయినా తెలియకడుగుతానూ... తిరుపతికి నా బలవంతం మీదనే బదిలీ చేయించుకున్నారు. అంతకు ముందు ఏ గుడిలో కూడా చేతులెత్తి దండం పెట్టనివాడివి, నీలో యింత మార్పు ఎందుకొచ్చిందో ఏమో. అంతా ఆ వేంకటేశ్వరుడు అనుగ్రహమే అనుకోవాల గదా!" ఆమె ఆశ్చర్యానికి అంతు లేకుండా పోయింది.

ఆమె మాట తీరుకు నాకు నవ్వొచ్చింది. నాలో వచ్చిన మార్పుకు కారణం, ఆమెకు చెప్పినా అర్థం గాదు.

"ఆయన భక్తులకు సేవ చేస్తే ఆ స్వామికి సేవ చేసినట్లే గదా! పరిష్కారం యిట్టే అయిపోయింది గదా!" అన్నాను.

ఆ మాటలు ఆమెకు టక్కున అర్థం కాలేదు. అర్థమైన తరువాత సుజాత బుగ్గన వేలేసుకొని గీతాసారం అర్థమైపోయిన అర్జునుడిలా మొహం పెట్టింది. "ఆ! ఎంత సులభంగా అన్నావ్? ఆ చేసేదేదో నువ్వే చెయ్. నాకు ఓపిక లేదు బాబూ. అయినా తెలియకడుగుతానూ... తిరుపతికి నా బలవంతం మీదనే బదిలీ చేయించుకున్నారు. అంతకు ముందు ఏ గుడిలో కూడా చేతులెత్తి దండం పెట్టనివాడివి, నీలో యింత మార్పు ఎందుకొచ్చిందో ఏమో. అంతా ఆ వేంకటేశ్వరుడు అనుగ్రహమే అనుకోవాల గదా!" ఆమె ఆశ్చర్యానికి అంతు లేకుండా పోయింది.

000

"అవును. పరిణతి లేని వయసులో అహంభావంతో ఆలోచించిన మాట నిజం!" అన్నాను.

సురేంద్ర ఆ కొండలలో నా వైపు తీక్షణంగా చూశాడు. నా మాటలు అతనికి ఆశ్చర్యం కలిగించి వుండవచ్చు.

ఆ చెట్ల మధ్య ఉదయపు గాలి సవ్వడి హాయిగా వుంది. ఎక్కడో పిట్టకూత! దూరంగా ఆకాశం అంత ఎత్తులో తిరుమల కొండపైకి ఎక్కుతున్న బస్సులు, కార్లు.

"దేవుడనేవాడు ఉంటే ఈ అనర్థాలు, కష్టాలూ, కన్నీళ్లూ ఎందుకు? అరాచకాలకూ, దుర్మార్గాలకూ శిక్షలు ఎందుకు పడవు? అని మూర్ఖంగా వాదించిన మాట నిజమే!" ఉదయపు నడకకు వచ్చి అలిపిరి కొండ దిగువన అడివిలో కాలిబాట మీద నడుస్తూ చెప్పాను.

నా మాటల్ని నమ్మలేక సురేంద్ర నన్ను ప్రశ్నించాడు. "నన్ను చూసి ఇంతకుముందు దేవుడితో ఏం మాట్లాడినావని ఎగతాళి చేస్తూ ఉంటివికదా. అనుభవం అయితే తప్ప తత్త్వం బోధపడదు, అవునా?"

"ఏ గుడ్డి అనుభవంతో, ఆలోచనతో, భయంతో నువ్వు దేవుడిని నమ్ముతున్నావో నాకు తెలియదు. నిలబడు చెపుతా" సురేంద్ర చేయిపట్టి ఆపుతూ అన్నాను. "అటు చూడు" అని తిరుమలగిరులకేసి చూపెట్టాను.

సూర్యుడి లేలేత కిరణాలు కొండ మీద పారాడుతున్న పొగమంచుపైబడి వింత శోభ సంతరించి ఉంది. పొగవాములు కొండ అంచును ముద్దాడుతూ సాగిపోతున్నాయి. ఆ అద్భుతసౌందర్యం ముందు మాటలు రాక నేను అలాగే నిలబడిపోయాను.

ముందు నేనే తెప్పరిల్లుకొని "ఇలా రా" అంటూ సురేంద్రను అలాగే ఆ పచ్చిక బయళ్లలో కొండ కిందకు లాక్కొనిపోయాను. ఆ కొండవాలు పైనుండి దుమికే సెలయేరు గలగలలు. దట్టమైన అడవి. ఆహ్లాదకరమైన పచ్చిక చివుళ్లు.

"అటు ఆ వరుస చూడు" అన్నాను.

ఏపుగా పెరిగి ఆనందంగా పరవశంతో ఊగే చెట్లకొమ్మలు! కొండవాలుతో పాటు పెరిగిన చెట్లు కొండకు రింగుల రింగుల క్రాపు చేయించినట్లు. శిఖరం మీద తలకు కిరీటం పెట్టినట్లున్న ఎత్తుగాటి రాతి వరుసలు.

నేను తిరుపతికి వచ్చినప్పటినుండి ఆ దృశ్యాన్ని చూస్తూనే ఉన్నాను. మనసులో పారవశ్యం పొందుతూనే ఉన్నాను. ఐనా సురేంద్రకు చూపించినపుడు నాకెందుకో మనస్సు ముప్పిరిగొంది. కొన్ని అనుభవాలకు హద్దులూ, కారణాలూ ఉండవు.

"బ్రహ్మాండమైన ఈ ప్రకృతి ముందు నా ఉనికి ఎంత? ఈ విశ్వాంతరాళంలో నాకు చోటెంత? ఈ అమోఘమైన రహస్యాల నిధిలో నాకు తెలిసిందెంత? ఈ భూనభోంతరాళంలో నేను చూసిందెంత? అని ఆలోచించిన తరువాత నా గర్వం సర్వమూ హరించుకుపోయింది. నా తనువు ఈ వటవృక్షం ముందు నామరూపాలు లేకుండా అయ్యింది..." ఎవరికో నేను చెప్పుతున్నట్లు చెప్పాను.

"నిజమే? ఇంతటి ఆలోచన నాకు లేదు గానీ, అప్పుడు నా మాటలు విన్నావు కాదు. వాల్మీకి నుండి వివేకానందుడి వరకు

ఆర్యభట్టు నుండి అబ్దుల్ కలాం వరకు ఈ సత్యాన్ని గ్రహించినవారేనని నాకు తెలుసు. నీకు ఇన్నేళ్లకు జ్ఞానోదయం అయింది, సంతోషం" అన్నాడు సురేంద్ర.

"నా మార్పుకు ఇంకో కారణం ఉంది" అన్నాను.

చెప్పమన్నట్లుగా నా వైపు చూశాడు.

"మా యింటికి బంధువు ఒకాయన వచ్చాడు. పేరు అమర్ నాథ్. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి. భోజనసమయంలో ప్రార్థన చేశాడు. అయిన తరువాత అడిగాను. 'దేవుడంటే నీకు నమ్మకమెందుకో?' అని. నన్ను వెర్రిబాగులవాడిని చూసినట్లు చూశాడు.

" 'నేను సరైనవాడింట్లోనే భోంచేస్తున్నాను' అని చిక్కగా నవ్వాడు. నేను శోధించాలనే సంకల్పంతోనే సమాధానం కోసం వేచివున్నాను. 'నేను నీ యింట్లో భోజనం చేస్తున్నానంటే ఆయన ఆజ్ఞ. మరి యింకా ఇద్దరు-ముగ్గురు నీకంటే దగ్గరివాళ్లు పిలిచారు. పోలేదే? ఎందుకంటే నాకా విధమైన ఆజ్ఞ, ఆలోచన యిచ్చింది ఆయనే.

" 'దేవుడున్నాడన్న భావన ఈ ప్రపంచంలో కోట్లమందికి సంతృప్తినిస్తుంది. ధైర్యాన్నిస్తుంది. బ్రతికేందుకు ఆసరా ఇస్తుంది. అది చాలదా దేవుడిని నమ్మేందుకు?' అన్నాడు నా వైపు జాలిగా చూస్తూ.

"నాకెందుకో పెదవులపై నవ్వు విరబూసింది. అది నా అజ్ఞానం కావచ్చు.

" 'నీ కొడుక్కు సమస్య వస్తే నువ్వు తీరుస్తావు. అవసరమైంది అందిస్తావు. నీకు సమస్య వస్తే మీ నాన్న సాంత్వన పరచి కార్యోన్ముఖుణ్ని చేస్తాడు. మరి మీ నాన్నకు అసాధ్యమైన ఆవేదన, ఆలోచన వస్తే... పరిష్కారమెలా?' నేను మాటలు రాక అట్లే చూస్తూండిపోయాను. లేదని ఎంతో వాదించాలని వున్నా అతడి మాట తీరు ముందు నిలబడదని తెలిసిపోయింది.

" 'నీ జీవితాన్ని నువ్వు దిద్దుకోగలనంటావు. ఇంపాజిబుల్! చాలాసార్లు ఓడిపోతావు. నీ కళ్ల ముందు నీ ప్రమేయం లేకుండా ఎన్నో జరుగుతుంటాయి. ఆపగలవా? గతిని మార్చగలవా? అపారమైన తెలివితేటలు, హోదా, హంగు, ఆర్భాటం, అన్నీ... అన్నీ చేతగాక ముడుచుకొని పడుకుంటాయి. కారణం?'

"వెర్రి నవ్వొకటి నవ్వుతూ నోరు పెగలక అలాగే వింటూ ఉండిపోయాను.

" 'నువ్వు దేవుడి ముందు శిరస్సు వంచి నిలబడి వినమ్రంగా ప్రార్థించడమనేది నీ అహాన్నీ, గర్వాన్నీ స్వార్థాన్ని త్యజించి నిన్ను నీవు తెలుసుకోవడమే. నీకో మంచి ఆలోచన రావాలన్నా, సకాలంలో నీ బుద్ధిని హెచ్చరించాలన్నా, ఆ లయకారుని సంకల్పం తప్ప నీ కృషి నాస్తి. రోజూ పూజ చేయడమనేది ఒక మంచి నడవడిక. చేసిన, చేయబోయే పనులకు ఒక మంచిచెడ్డల బేరీజు, సాధ్యా సాధ్యాల మదింపు.' నాకంతా అర్థమైనట్లే వుంది. నాలో కొట్టుమిట్టాడుతున్న సందిగ్ధత పటాపంచలైంది. ఒక విశ్వాత్మ నాలో ప్రవేశించి నన్ను సంస్కరించినట్లు భావించాను."

000

"గెస్ట్ హౌస్ శుభ్రంగా పెట్టారా? రూమ్ ఫ్రెష్ కొట్టారా? రాత్రి దోమలు కుట్టకుండా మ్యాట్స్ ఏర్పాటు చేశారా? పండ్లు, వాటర్ బాటిల్స్, బ్రష్, పేస్ట్, సోప్, ఆయిల్, సేవింగ్ సెట్, టవల్, బొకేస్..."

పై ఆఫీసర్ సుబ్రహ్మణ్యం వివరాలు అడుగుతుంటే పద్మావతి అతిథిగృహంలో సమాధానం చెప్తున్నాను. ఆయనకు పైఅధికారులు ఎక్కడ లోపం ఉంటే నొచ్చుకొని తనను నొప్పించే మాటలంటారని భయం! అది గమనించి ఆలోచిస్తున్నాను.

"ఎక్కడా ఏమీ తక్కువలు లేవు గదా?" అడిగాడు సుబ్రమణ్యం.

"లేవు సార్! అన్నీ అమర్చాము. బోల్డంత అవుతూ వుంది సార్ డబ్బు!" అన్నాను.

"అందుకే కదా ఈ ప్రోటోకాల్ అంటే తల బొప్పి కట్టేది!"

"అధికారి ఒక్కడే అయితే ఫరవాలే. ఐదారుమందితో వస్తే అందరికీ సేవ చెయ్యాలంటేనే కష్టం."

"వాళ్ల వెంట వచ్చేవాళ్లనే ఎక్కువగా చూసుకోవాల. లేదంటే నీ గతి అంతే! భాస్కరయ్య చెప్పలేదా?" అన్నాడు విసుగ్గా.

"రేపు రాత్రి అంటే మరునాడు ఉదయం సుప్రభాతం, అర్చన, తోమాలసేవ మూడు దర్శనాలు కావాలంట. యుగంధర్‌తో చెప్పి ఏర్పాటు చేశారు కదా!"

"చెప్పాను సార్! మొత్తం దర్శనాలకే నాలుగువేల చిల్లర అవుతుంది" అన్నాను.

"డబ్బులు కట్టి తీసుకోండి ముందు" అన్నాడు.

నాకెందుకో గాని ఈ దైవభక్తి పేరుతో వచ్చి డిపార్టుమెంటు వాళ్లతో అంతేసి డబ్బు కట్టించి దేవుడి దగ్గర మొక్కేవాడిని చూస్తే కంపరమొస్తుంది. చాలామంది జేబులో నుండి పైసా తీయకుండా పండ్లు, టాబెట్లు చివరికి లుంగీ, బనీను. డ్రాయర్లు తెప్పించుకుంటారు. మరీ షేవింగ్ బ్రష్, క్రీము, సోపు టవల్స్ కూడా పెట్టకపోతే చిందులేస్తారు. తేనె బాటిళ్లు, ఖర్జూరం, ముంతమామిడి కూడా అడిగి తెప్పించుకునేవాళ్లు ఉన్నారు. అంతెందుకు, తిరుగు ప్రయాణం టిక్కెట్లు కూడా తెప్పించుకొని టాటా చెప్పేవాళ్లు ఉన్నారు. అసలు వాళ్ల కంటే తోడుగా వచ్చే అటెండర్లకు, పి.ఏ.లకు. బంధువులకు సేవలు ఎక్కువ చేయాలి. అయినా ఆ దేవుడు చూస్తూ వుండడనా వీళ్ల నమ్మకం? వీళ్లు అవన్నీ ఆలోచిస్తే మాకు చెప్పరు. ఆలోచించినవాళ్లు కాఫీ ఖర్చుతో సహా యిస్తారు. ఇవ్వనివాళ్లకు దేవుడు ఉన్నాడనే భయం తప్ప భక్తి లేదు.

నేను ఆలోచనలో వుండగానే సుబ్రహ్మణ్యం అన్నాడు. "ఏమిటి మీరు ఆలోచిస్తున్నారు? డబ్బు తలా యింత వేసుకుందాం. మీరేమీ అంతా భరించాల్సిన పని లేదు!" ఆ మాటకు నేను నవ్వుకుంటూ వుండగానే తిరిగి అన్నాడు. "ఖర్చులన్నీ కమిషనర్ గారే మనకు చెల్లిస్తానన్నాడు. మీరు భయపడవద్దు."

ఆ మాటలకు నాకు చచ్చేంత నవ్వొచ్చింది. నవ్వితే ఫీలవుతాడని తమాయించుకున్నాను.

(మిగతా వచ్చే వారం)

